క్లుప్తంగా

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన రాజిరెడ్డి



జనగామ: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను గాంధీ భవన్‌లో పీసీసీ అధికారి ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించిన మాట్లాడినట్లు రాజిరెడ్డి తెలిపారు.

మహేశ్‌కుమార్‌ను కలిసిన మహిళా కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకులు గురువారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నాయకులు ఘన్‌పూర్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను టీపీసీసీ అధ్యక్షుడికి వివరించారు. వడ్లూరి మౌనిక, రజిని, చింత జ్యోత్స్న, శోభ, రమ, యామిని, సుప్రియ, ప్రశాంతి, కొముర‌మ్మ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

బచ్చన్నపేట: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మండలంలోని బండనాగారం, కట్కూర్ గ్రామాల నాయకులు ఆయన నివాసంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వీట్ తినిపించి శాలువాతో సన్మానించారు. ఎన్నికల హామీలో భాగంగా పలు గ్రామాల మట్టిరోడ్లను బీటీలుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేశారు. బావండ్ల కృష్ణంరాజు, చల్ల సుధాకర్‌రెడ్డి, శివరాత్రి రాజనర్సు, రాపెల్లి జనార్ధన్, కొప్పురపు శ్రీనివాస్‌రెడ్డి, మూసిని రాజు, శ్రీశైలం, కొప్పురపు రాజిరెడ్డి, రాంబ్రహ్మం, విధేయ్ పాల్గొన్నారు.

దుర్గమ్మకు పూజలు



జనగామ: పట్టణంలోని బతుకమ్మకుంట విజయదుర్గామాత అమ్మవారిని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు గురువారం దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పోకల లింగయ్య, ఉపాధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్రగుప్త, జేఏసీ నాయకుడు ఆకుల సతీష్ ఉన్నారు.

సన్మానం

లింగాలఘణపురం: మండలంలోని వాసవి క్లబ్ ఆఫ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్‌ను ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు దారం అశోక్, ప్రధాన కార్యదర్శి గొడిశాల శివరామకృష్ణ, కోశాధికారి అనంత రాములు, సభ్యులు పాల్గొన్నారు.

టీచర్లకు..

బచ్చన్నపేట: బండనాగారం ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు డి.హేమరాణి, వి.సంపత్‌కుమార్, ఎం.శ్వేత, ఎం.వసంతిలను విద్యార్థులు గురువారం శాలువాతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సిద్దయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో అతిథి భోజనం

తరిగొప్పుల: మండల పరిధిలోని సోలిపురం ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం రాములు ఆధ్వర్యంలో గురువారం అతిథి భోజనం ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం కుమార్తె పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అతిథి భోజనం వడ్డించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్యంగి నార్తిక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి మృతి



వెంకన్న(ఫైల్)

జనగామ: పట్టణంలోని 21వ వార్డు బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి, కుర్మసంఘం నాయకుడు, టీవీ దుకాణం యజమాని బాల్దె వెంకన్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. హైదరాబాద్ నుంచి మృతదేహం జనగామకు తీసుకురాగా, నేడు(శుక్రవారం) అంత్యక్రియలు జరుగనున్నట్లు స్నేహితులు తెలిపారు. 21వ వార్డు కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్, వార్డు ప్రముఖులు, నాయకులు తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

జఫర్‌గఢ్: మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల దర్గయ్య (45) పురుగుల మందు తాగి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు వివరాల ప్రకారం.. షాపల్లికి చెందిన దర్గయ్య గత కొద్దిరోజులుగా మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్యతో గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో ఈనెల 16న మనస్థాపానికి గురైన దర్గయ్య వ్యవసాయ బావివద్ద పురుగుల మందుతాగి స్పృహతప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైపాస్ బాధలు తీరేదెప్పుడో!



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న నిడిగొండ గ్రామస్తులు (ఫైల్)



రఘునాథపల్లిలో జాతీయ రహదారిపై నిలిచిన వరద నీరు (ఫైల్)

- వరద ముంపు.. తరచూ ప్రమాదాలు
- నిడిగొండ, రఘునాథపల్లి వద్ద దుస్థితి
- అండర్‌పాస్‌ల కోసం డిమాండ్
- పట్టించుకోని సంబంధిత అధికారులు

రఘునాథపల్లి: బైపాస్ రోడ్డుపై బాధలు తప్పడం లేదు. వర్షం పడితే ముంపు ముప్పు.. వేగంగా వెళ్తోన్న వాహనాలతో ప్రమాదాలు.. రోడ్డు దాటాలన్నా ప్రాణాలకు తెగించాల్సిన దుస్థితి. నాలుగు లేన్లుగా విస్తరించినా 163 జాతీయ రహదారిపై ప్రమాణాల ప్రకారం వసతులు కల్పించకపోవడంతో వాహనదారులతో పాటు సాధారణ పౌరులకూ ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడం.. నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం పౌరులకు శాపంగా మారుతోంది. వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై రఘునాథపల్లి, నిడిగొండ గ్రామాల వద్ద వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. నిడిగొండ క్రాసింగ్‌ల వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఆ గ్రామం నుంచి జాతీయ రహదారిపైకి వాహనాలు వచ్చే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ రహదారిపై అతి వేగంగా వెళ్లే వాహనాలు అదుపు తప్పి సర్వీసు రోడ్ల వైపు నుంచి వచ్చే వాహనదారులను ఢీకొడుతున్నాయి. ఇక్కడ వారంలో రెండు, మూడు ప్రమాదాలు జరుగుతుండడం గమనార్హం. దీంతో కొందరు దివ్యాంగులుగా మారి వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇక పాదచారులు ఇక్కడ రోడ్డు దాటడం పెద్ద సాహసమే. రోడ్డు దాటుతున్న క్రమంలో ఇప్పటికే పలువురు మృతి చెందారు. దీంతో ఇక్కడ అండర్‌పాస్ నిర్మించాలని పలుమార్లు గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అయినా అధికారులు స్పందించిన దాఖలాలు లేవు.

విస్తరణలో బస్టాండ్ తొలగించి నిర్మించలేదు

విస్తరణలో భాగంగా నిడిగొండ వద్ద బస్టాండ్‌ను తొలగించి తిరిగి నిర్మించ లేదు. మండుటెండలో రోడ్డుపై నిలబడి బస్సులు, ఆటోలు ఎక్కడం ప్రమాదకరంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి ఇరువైపులా సర్వీస్ రోడ్లపై బస్‌షెల్టర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాలకు చెందిన ప్రయాణికులు కోరుతున్నారు.

ఆర్‌వీఎస్ వద్ద ముంచెత్తుతున్న వరద

అత్యంత రద్దీగా ఉండే మండల కేంద్రంలోని ఆర్‌వీఎస్ వద్ద వరద ముంపు వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇటీవల వర్షానికి రహదారి జలమైంది. జాతీయ రహదారి రెండు లేన్లలో మోకాలి లోతు వర్షపు నీరు నిల్వడంతో కిలోమీటర్ల మేర వాహనాలు స్తంభించడంతో పోలీసులు, అధికారులు.. మధ్య ఉన్న డివైడర్‌ను పొక్లెయినర్‌తో తొలగించి నీరు బయటకు పంపారు. అయినా మూడు గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పూర్తిస్థాయిలో డ్రైనేజీల నిర్మాణం, పొలాల నుంచి ఈ వైపు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

క్రాసింగ్ మూసేయడంతో వ్యాపారాలు కుదేలు

ఖిలాషాపూర్‌కు వెళ్లే మార్గంలో రహదారిపై క్రాసింగ్ ఉండేది. ప్రమాదాలు జరుగుతున్నాయని క్రాసింగ్‌ను మూసి వేశారు. దీంతో మండల కేంద్రంలో వ్యాపారాలు కుదేలయ్యాయి. ఇక్కడ అండర్‌పాస్ నిర్మించాలని మండల కేంద్రంలోని వ్యాపారులు కేంద్ర మంత్రి గడ్కరికి విన్నవించినా ఫలితం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అండర్‌పాస్ నిర్మించాలి



నిడిగొండ వద్ద జాతీయ రహదారిపై అండర్‌పాస్ తప్పనిసరిగా నిర్మించాలి. పలు గ్రామాలకు సెంటర్ పాయింట్ అయిన ఇక్కడ అండర్‌పాస్ లేక పోవడంతో ఇప్పటికే 34 మంది మరణించారు. కొందరు గాయపడ్డారు. అయినా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. 11 గ్రామాల కూడలి వద్ద అండర్‌పాస్ లేకుండా రహదారి డిజైన్ ఎలా చేశారు..? అది నిబంధనలకు విరుద్ధం. ఇప్పటికైనా అధికారులు తప్పు సరిదిద్దుకోవాలి.

– కొంగరి నర్సింగరావు, నిడిగొండ

వ్యాపారాలు సాగడం లేదు



ఖిలాషాపూర్ వెళ్లే మార్గంలోని జాతీయ రహదారిపై అండర్‌పాస్ నిర్మించాలి. ఇక్కడ అండర్‌పాస్ లేక వ్యాపారాలు సాగడం లేదు. బైపాస్ రహదారులు నిర్మించే క్రమంలో వాహనాల రాకపోకలు ఎక్కువగా సాగే గ్రామాలకు సెంటర్ ఉన్న ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు నిర్మించాలి. కానీ ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం విచారకరం. ఆర్‌వీఎస్ వద్ద వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి.

– పడకంటి రవీందర్, రఘునాథపల్లి

పశువులకు టీకా తప్పనిసరి

జఫర్‌గఢ్: పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకా తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి వై.రాధాకిషన్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పశువులకు టీకా వేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహాయ సంచాలకులు డాక్టర్ సారంగపాణి, మండల పశువైద్యాధికారి సీహెచ్ రజిత, వెటర్నరీ అసిస్టెంట్ మంజుల, గోపాల మిత్రులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి



కొడకండ్ల: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘమిత్రరెడ్డి, వెంకటయ్య, అమరేందర్, నవీన్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సందేశం నవతరానికి స్ఫూర్తి

పాలకుర్తి టౌన్: వాల్మీకి మహర్షి అందించిన సందేశం నవతరానికి స్ఫూర్తిదాయకమని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ అర్చకుడు చక్రవర్తుల కళ్యాణ సుందరాచార్యులు అన్నారు. మండలంలోని వల్మిడిలో మునులు గుట్టపై వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.

దేవరుప్పుల: వాల్మీకి జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉపేందర్‌రెడ్డి

నర్మెట: పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతోపాటు కన్నెబోయినగూడెంలో గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు, రైతులకు అండగా ఉంటుందని ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పాండ్యాల రమేశ్, బోగా అంజయ్య, సీఈఓ కొన్నె వెంకటయ్య, ఏఈఓ జగదీష్, చేర్యాల మార్కెట్ కమిటి డైరెక్టర్లు యసర్ల అంజయ్య, ధరావత్ లక్ష్మి, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, బీసీ సెల్ రాష్ట్రకార్యదర్శి ఫరీదులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామంలో రాజవరం రైతుమిత్ర మల్టీ పర్పస్పర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం చైర్మన్ కాల్వ కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. డైరెక్టర్లు వెంకటేష్, కుమారస్వామి, రాములు, ఐలయ్య, రమాదేవి, కేతమ్మ, అశోక్, లావణ్య పాల్గొన్నారు.

ముగిసిన శరత్కాల మహోత్సవాలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: మండలకేంద్రంలోని యోగలింగేశ్వర సహిత రాజరాజేశ్వరి ఆలయంలో శరత్కాల మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. 75వ శరత్కాల మహోత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి హోమాన్ని పాలకుర్తి సుధాకరగౌతంశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ వేరువేరుగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనం పొందారు. హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాలతో పాటు పాలకుర్తి నియోజకవర్గం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలకు హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని వేదపండితుల ఆశీర్వచనం పొందారు.

‘ఇందిరమ్మ కమిటీల’ ఎన్నికపై నిరసన



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

జఫర్‌గఢ్: ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా ఎన్నుకోవడాన్ని నిరసిస్తూ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పట్టపూరి సదయ్యగౌడ్ నేతృత్వంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం సదయ్యగౌడ్ మాట్లాడుతూ 10 ఏళ్ల నుంచి పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీల్లో అవకాశం కల్పించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకపక్షంగా వ్యవహించడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో తాటికాయల శరత్‌బాబు, రడపాక రాజ్‌కుమార్, కైరిక మల్లయ్య, లచ్చిరాంనాయక్, భిక్షపతి, నంచర్ల యాదగిరి పాల్గొన్నారు.

పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వని ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్: దాదాపు పదిహేను ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వారికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని మహిళా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ అన్నారు. ఘన్‌పూర్ మండలంలో పాత కాంగ్రెస్ వారికి గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మహిళా కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇటీవల నియామకమైన మార్కెట్ కమిటీలో తమకు అన్యాయం జరిగిందని, కనీసం పార్టీ సభ్యత్వం లేనివారికి చైర్మన్ పదవి ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కడియం ఆలోచించాలని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పనిచేసిన వారిని గుర్తించి సముచితస్థానం కల్పించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నారగోని సరిత, బి.సుమలత, సీహెచ్.రాణి, కనకలక్ష్మీ, లావణ్య, ఎల్లమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

‘ఆరోపణలు మానుకోవాలి’

రఘునాథపల్లి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పనికిరాని ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ నేత రాపోలు రామ్మూర్తి హెచ్చరించారు. గురువారం మండలంలోని కంచనపల్లిలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నాడు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి తెలంగాణ వాదాన్ని అడ్డుపెట్టుకుని కార్యకర్తలను దగా చేసి పార్టీ మారిన రాజయ్యా.. నీవా నీతులు చెప్పేది అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జిల్లా మహిళా నాయకురాలు తుమ్మ విజయమేరిజోజిరెడ్డి, పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు మనోహర్ తదితరులు ఉన్నారు.

బ్యాంకులకు వెళ్తున్నారా.. జాగ్రత్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

రఘునాథపల్లి: బ్యాంకుల్లో నగదు డ్రా చేసేందుకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బ్యాంకుల నుంచి డ్రా చేసిన డబ్బులు మోసపూరితంగా దోపిడీ జరుగుతున్న నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ వద్ద బ్యాంకు అధికారులతో కలిసి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు మీ దృష్టి మరల్చి డబ్బులు చోరీ చేసే అవకాశమున్న దృష్ట్యా జాగ్రత్త వహించాలన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవల నగదు చోరీ జరిగింది. బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకొని వస్తోన్న వ్యక్తులతో మాట కలిపి వారి దృష్టి మరల్చిన దుండగులు నగదుతో ఉడాయించారన్నారు. బ్యాంకుకు వెళ్లి డ్రా చేసి తిరిగి వెళ్లే క్రమంలో పరిసర ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు గమనిస్తున్నారా.. గుర్తు తెలియని వ్యక్తులు మిమ్మల్ని ఫాలో అయినా.. పరిశీలించినా, కదలికలు గుర్తించి వెంటనే 100కు గాని స్థానిక ఎస్సైకి ఫోన్ చేసి సమాచారమివ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేష్, ఎస్‌బీఐ మెనేజర్ మహినా, ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్, అకౌంటెంట్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలుంటే నేరుగా సంప్రదించండి




లక్ష్మీనారాయణ, ఏడీ

చిల్పూరు: వినియోగదారులు విద్యుత్ సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలని మండల ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం చిల్పూరు సబ్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన ఆయన గురువారం సబ్ ఇంజనీర్ వినీత్‌రెడ్డితో కలిసి రాజవరం, చిన్నపెండ్యాల, మల్కాపూర్, ఫత్తేపూర్ సబ్‌స్టేషన్ల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎల్ఐ, ఎల్ఎంలు నీలం ఐలేష్, పోలోజు రాంమూర్తి, మహేందర్‌రెడ్డి, గణేష్, సురేందర్‌రెడ్డి, ఐలయ్య, మధు, చంద్రశేఖర్, ఏఎల్ఎంలు అశోక్, రత్నాకర్, రాజిరెడ్డి, విజయ్‌కుమార్, విజయ్, సిబ్బంది ఉన్నారు.

పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: మహిళా సంఘాల వారికి ప్రభుత్వ పథకాలపై సరైన అవగాహన ఉండాలని ఐకేపీ ఏపీఎం కడారి కుమారస్వామి అన్నారు. మండలంలోని ఛాగల్లు గ్రామంలో వీఏఓ క్లస్టర్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎం మాట్లాడారు. వీఏఓలు మల్లిక, లావణ్య, హైమావతి, కవిత, గీత, చిరంజీవి, రమ్య, యాకలక్ష్మి, రజిత పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



గాయపడిన చిన్నారి

చిల్పూరు: వీధి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని మల్కాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఆరెల్లి రవి కూతురు శ్రీవిద్య ఇంటి వద్ద ఆడుకుంటుండగా వీధికుక్కలు వచ్చి బాలికపై దాడి చేశారు. వెంటనే తండ్రి వచ్చి వాటిని తరిమేశాడు. అప్పటికే పాప తొడపై కుక్కలు కరిచాయి. వారంలో ముగ్గురిపై వీధికుక్కలు దాడిచేసినా జీపీ సిబ్బంది పట్టించుకోకపోవడం సరికాదని రవియాదవ్ అన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇంగ్లిష్ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తాత్కాలిక ప్రాతిపదికను టీజీటీ ఇంగ్లిష్ బోధించేందుకు అర్హులైన వారు ఈ నెల 19న ఒరిజినల్ సర్టిఫికెట్లతో డెమోకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సునీత గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇంగ్లిష్ సబ్జెక్టులో పీజీ పూర్తి చేసి బీఎడ్, ఇంగ్లిష్ మెథడాలజీలో శిక్షణ పొందిన అభ్యర్థులు అర్హులని వివరించారు.

భూమిపూజ

చిల్పూరు: దివంగత జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి స్వగ్రామం రాజవరంగ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదురుగా గురువారం ఆయన విగ్రహ ఏర్పాటుకు కుటుంబ సభ్యులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి భార్య సుజాత మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సహకరించడం అభినందనీయమన్నారు. సంపత్‌రెడ్డి తండ్రి జయపాల్‌రెడ్డి, తమ్ముడు వెంకట్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా కర్ణాకర్‌రెడ్డి

జఫర్‌గఢ్: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో నూతన మండల వ్యవసాయ అధికారిగా కర్ణాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాగా, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కర్ణాకర్‌రెడ్డికి ఏఈఓలు ఆహ్వానం పలికి సత్కరించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ విరమణ తప్పదని ఘన్‌పూర్ ఎన్పీడీసీఎల్ డీఈ రాంబాబు అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ ఆఫీస్ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన వారికి స్థానిక డివిజన్ కార్యాలయంలో గురువారం వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీఈ మాట్లాడారు. జేఏ నర్సింహారెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు ఐలేష్, ఓ.యాదగిరి, శ్రీధర్‌పటేల్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై అయ్యాల శ్వేత తెలిపారు. సిబ్బంది బాలోజీ, గాలీబ్, శ్రీనివాస్, ప్రదీప్ గురువారం అబ్దుల్‌నాగారంలో పెట్రోలింగ్ చేస్తుండగా చిల్పూర్ మండలం లింగంపల్లి శివారులోని వాగుల నుంచి తీసిన ఇసుకను మండలంలోని పలు గ్రామాలకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ యజమానులు చిల్పూర్ మండలం లింగంపల్లికి చెందిన మేకల రాజు, మోతె శ్రీనివాస్‌లతో ట్రాక్టర్ డ్రైవర్స్ మాలోతు సందీప్, గొనెల విష్ణువర్ధన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన ఇల్లందుల ఐలయ్య ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా గురువారం స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

జఫర్‌గఢ్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలు పాఠశాలల పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె. సీతారామయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బుగులు వెంకన్నను దర్శించుకున్న మార్కెట్ చైర్మన్

చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి దంపతులు గురువారం బుగులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశాక మొదటి సారిగా ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్‌శర్మ అర్చకులు రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శాలువాలతో సన్మానించారు.

నియామకం

దేవరుప్పుల: సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నల్ల విక్రమ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గోపాల్‌దాస్ ఉపేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

దేవరుప్పుల: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ కోరారు. ఈ మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు.

‘సమస్యలు పట్టించుకోని నాయకులు’



సభ్యత్వ నమోదు చేస్తున్న తిరుపతిరెడ్డి

బచ్చన్నపేట: ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన నాయకులు టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా వారి స్వప్రయోజనాలకు ఆ పదవులను వాడుకున్నారని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో చేపట్టిన ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజ్, కార్యదర్శి నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూసిని వేణుగోపాల్, ఉగ్ర రాములు, కోటి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

జఫర్‌గఢ్: తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు బుల్లె స్పందన, పెండ్లి నిఖిత, లకావత్ దీపిక, మాచర్ల రిషిత, భూక్య రాణి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం దామెర షారోన్ తెలిపారు. ఇటీవల జనగామలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన వీరు ఈనెల 18 నుంచి వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎంతోపాటు పాఠశాల దాత ప్రవీణ్‌రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భాగ్యమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థినులను గురువారం అభినందించారు.

‘బాలయేసు’ నుంచి..



స్వాతి ఖుష్బు

దేవరుప్పుల: జిల్లా కేంద్రంలోని ప్రిస్టెన్ గ్రౌడ్‌లో తలపెట్టిన సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ జిల్లా స్థాయి పోటీల్లో గురువారం బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన బాలికలు కునుసోతు స్వాతి, ఖుష్బులు ఎంపికైనట్టు ఆ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం భగత్ తెలిపారు. సాఫ్ట్‌బాల్ స్టేట్‌మీట్ పోటీలకు బాలికల ఎంపికపట్ల పాఠశాల కరస్పాండెంటు బ్రదర్ జేసురాజు, పీఈటీ కృష్ణ, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

క్రీడా పరికరాల అందజేత



క్రీడా సామగ్రి అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ హైస్కూల్ 2003–04 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలకు చేరుకుని హెచ్‌ఎం డాక్టర్ భారత రవీందర్‌కు రూ.16 వేల విలువ గల క్రీడా సామగ్రిని అందించారు. సీఆర్‌పీ శ్రీనివాస్, నర్సింగరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.